# కుటుంబ బోధనా సాధనాలు

shepherds
GLOBAL CLASSROOM

Shepherds Global Classroom క్రీస్తు శరీరాన్ని శక్తివంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్రైస్తవ నాయకుల కోసం పాఠ్యాంశాలను అందిస్తూ వారిని సిద్ధపరుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మిక శిక్షకులకు 20-కోర్సుల పాఠ్యాంశాల సాధనాన్ని అందించడం ద్వారా, స్వదేశీ శిక్షణా కార్యక్రమాల సంఖ్యను విస్తరించాలని మేము ఆశిస్తున్నాము.

ఈ కోర్సు డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఉచితంగా అందుబాటులో ఉంది
https://www.shepherdsglobal.org/courses

కాపీరైట్ © 2023 Shepherds Global Classroom
మొదటి ఇంగ్లీష్ ఎడిషన్ నుండి తెలుగులోకి అనువదించబడింది.

సర్వ హక్కులు ప్రత్యేకించబడినవి.

సూచించకపోతే, అన్ని వాక్యాలు తెలుగు తెలుగు ఓల్డ్ వెర్షన్ బైబిల్ - పరిశుద్ధ గ్రంథము O.V. బైబిల్ నుచి తీసుకొనబడినవి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అనుమతి ద్వారా ఉపయోగించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**చిన్న పిల్లలకు ప్రశ్నోత్తరాలు**

రచయిత: Johnathan Arnold
Johnathan Arnold's Holy Joys Kids' Catechism, 2022 పుస్తకం నుండి. ఈ catechism యొక్క అందమైన బొమ్మలతో కూడిన ముద్రిత ప్రతిని పొందడానికి సందర్శించండి: https://holyjoys.org/shop. అనుమతితో ముద్రించబడినది.

**పిల్లలకు ప్రశ్నోత్తరాలు**

రచయితలు: Dr. Matt Friedman and Dr. Ray Easley

Dr. Matt Friedeman's *Discipleship in the Home* (Wilmore: Francis Asbury Society, 2010), pp. 125-143 నుండి.

అనుమతితో ముద్రించబడినది, స్వల్పంగా సంక్షిప్తం చేయబడింది — 126 ప్రశ్నల నుండి 116 ప్రశ్నలకు, చిన్న మార్పులతో.

**సామెతల గ్రంథంనుండి సూత్రాలు**

ప్రధాన రచయిత: Dr. Stephen K. Gibson


**అనుమతుల గమనిక:**

ఈ కోర్సు క్రింది మార్గదర్శకాల ప్రకారం ప్రింట్ మరియు డిజిటల్ ఫార్మాట్‌లలో ఉచితంగా ముద్రించబడుతుంది మరియు పంపిణీ చేయబడుతుంది: (1) కోర్సు కంటెంట్ ఏ విధంగానూ మార్చబడకపోవచ్చు. (2) కాపీలను లాభం కోసం అమ్మకూడదు. (3) విద్యా సంస్థలు ఈ కోర్సును ఉచితంగా లేదా ట్యూషన్ ఫీజు తీస్కొని కాపీ గా ఉపయోగించు కోవచ్చు (4) Shepherds Global Classroom అనుమతి మరియు పర్యవేక్షణ లేకుండా కోర్సు అనువదించబడదు.

# విషయాసూచిక


అపొస్తలుల విశ్వాస ప్రమాణం ........................................................ 6

పరలోక ప్రార్ధన ........................................................................ 7

తల్లిదండ్రులకు: 1 & 2 సాధనాలు ................................................ 9

చిన్న పిల్లలకు ప్రశ్నోత్తరాలు ....................................................... 13

పిల్లలకు ప్రశ్నోత్తరాలు ................................................................ 23

తల్లిదండ్రులకు: సాధనం 3 ............................................................ 49

సామెతల గ్రంథంనుండి సూత్రాలు ................................................... 51

# అపొస్తలుల విశ్వాస ప్రమాణం

పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని
నేను నమ్ముచున్నాను;

ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును
నమ్ముచున్నాను. ఈయన పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియ గర్భమున
ధరింపబడి ఆమెకు పుట్టెను.
పొంతు పిలాతు కాలమందు బాధపడి,
సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
అదృశ్యలోకములోనికి దిగెను.
మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచి,
పరలోకమునకెక్కి
సర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున కూర్చుండియున్నాడు,
సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.

పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.
పరిశుద్ధ సార్వత్రిక సంఘమును
పరిశుద్ధుల సహవాసమును
పాపక్షమాపణను
శరీర పునరుత్థానమును
నిత్యజీవమును నమ్ముచున్నాను. ఆమేన్.

# పరలోక ప్రార్థన

పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక.

నీ రాజ్యము వచ్చుగాక.

నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక.

మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.

మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.

మమ్మును శోధనలోకి తేక,

దుష్టునినుండి మమ్మును తప్పించుము.

ఏలయనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరం నీపై ఉన్నావు తండ్రి. ఆమెన్.

- మత్తయి 6:9-13

# తల్లిదండ్రులకు: 1 & 2 సాధనాలు

## ప్రశ్నోత్తరాల ద్వారా బోధించడం

ప్రశ్నలు అడగడం, క్లుప్తంగా సులభంగా జవాబులు ఇవ్వడం, శతాబ్దాలుగా వాడుతున్న ప్రభావవంతమైన బోధనా విధానం.

ఈ పుస్తకంలోని ప్రశ్నలు జవాబులు, ప్రాథమిక క్రైస్తవ నమ్మకాల్ని పరిచయం చేస్తాయి.

**సాధనం 1** చిన్న పిల్లలకు బోధించడానికి ఉపయోగపడుతుంది. ఇది వారు పెరిగే కొద్దీ మరింత శిక్షణ కోసం ఒక బలమైన పునాదిని అందిస్తుంది.

**సాధనం 2** పిల్లలకు, అలాగే క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వాళ్ళకి బోధించడానికి ఉపయోగపడుతుంది. ఇచ్చిన సమాధానాలు, మరింత చర్చకు, నేర్చుకోవడానికి అవకాశాలను కల్పించే సంక్షిప్త వివరణలు. ఈ బోధన ఒక ఇంటి బయటి ఆకారం లాంటిది: ఇది దానికదే సంపూర్ణం కాదు, కానీ క్రైస్తవ విశ్వాసానికి సంబంధించిన వివరాలను నిర్మించడానికి ఒక ప్రాథమిక నిర్మాణాన్ని అందిస్తుంది.

## ఒక కుటుంబంగా ఈ సాధనాలను ఎలా ఉపయోగించాలి

ఈ వనరుల్లో ఏదైనా సరిగా ఉపయోగించాలంటే, ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన జవాబును ఉన్నది ఉన్నట్లుగా కంఠస్థం చెయ్యాలి. జవాబుల్ని సంగ్రహించకూడదు లేక వివరించకూడదు. బదులుగా, ఉన్నది ఉన్నట్లుగా అవే పదాలు కంఠస్థం చెయ్యాలి. అవే పదాలు కంఠస్థం చేయడంవల్ల ఎక్కువ కాలం గుర్తుంటాయి. అలాగే, విద్యార్థులు కచ్చితత్వంతో ఉండటం కూడా నేర్చుకుంటారు.

ప్రతిరోజు 10 నిముషాలు కేటాయించి, ఈ పుస్తకంలోని ప్రశ్నలు జవాబులు సమీక్షించాలి. అందరూ కలిసి ఉండే భోజన సమయం అధ్యయనానికి ఉత్తమమైన సమయమని కొన్ని కుటుంబాల భావన.

కేవలం బోధనా సమయాన్ని నడిపించే నాయకుడి చేతిలో మాత్రమే ఈ పుస్తకం ఉంటుంది. నాయకుడు, మొదట ప్రశ్న చదివి, అందరూ వింటుండగా జవాబు చదువుతాడు. ఆ తర్వాత అందరూ కలిసి చెప్పాలి.

ప్రశ్న, జవాబులను మళ్ళీ చదువుతుండగా, చిన్న పిల్లలు అతని వెంబడి చెప్పాలి. అతడు ప్రశ్నను అలా మళ్ళీ మళ్ళీ చెప్తూ ఉండాలి. క్రమంగా (కొన్ని రోజుల్లో) జవాబు చెప్పడం ఆపెయ్యాలి, పిలల్లు ఆ పదాలు కంఠస్థం చేస్తూ ఎలాంటి సహాయం లేకుండా చెప్పగలుగుతారు. నాయకుడు అడుగుతాడు, పిల్లలు జవాబిస్తారు-ఇదే ప్రశ్న-జవాబు పాఠం యొక్క ఉద్దేశ్యం.

**సాధనం 2 కొరకు అదనపు సూచనలు**

మునుపటి జవాబును అందరూ కంఠస్తం చేసిన వెంటనే మరో క్రొత్త ప్రశ్న చదవాలి.

జాబితాలో ముందుకు వెళ్తూ, మరలా మరలా సమీక్షించండి. మునుపటి ప్రశ్నోత్తరిలోని చాలా పదాలు కంఠస్థం చేసిన తర్వాత, నెమ్మదిగా కొత్త ప్రశ్నలను జోడించండి.

ఒక్కసారి ప్రశ్నల భాగమంతటిని కలిసి చెప్పగలిగినప్పుడు, జవాబులు ఎక్కువ కాలం గుర్తుండేలాగా వారానికి ఒకసారి భాగమంతటినీ మళ్ళీ పునరావృతం చెయ్యాలి.

కొత్త అంశాలను నెమ్మదిగా జోడించడం మరియు వాటిని పదేపదే పునరావృతం చేయడం - ఈ రెండు పద్ధతులు ఆసక్తి ఉన్న ఉపాధ్యాయుడు, స్నేహితుడు లేదా తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో కాస్త సమయం కేటాయించే విద్యార్థులలో అద్భుతమైన ఫలితాలను చూపిస్తాయి. అభ్యాసాన్ని సరదాగా చేయండి మరియు విద్యార్థి విజయాన్ని వేడుకలా జరుపుకోండి.

ప్రశ్నోత్తరాలను అనుదిన కుటుంబ ఆరాధనలో భాగంగా చేసుకోవచ్చు. పిల్లల మధ్య పోటీగా, వాటిని చిన్నపిల్లల సంఘు కార్యక్రమాల్లో వాడొచ్చు. పిల్లలకు అర్థమయ్యేలా మరిన్ని వివరణలు, ఉదాహరణలు మీరు ఉపయోగించవచ్చు.

## ఒక కుటుంబ ఆరాధన ప్రణాళిక

అనేక రకాలైన కుటుంబ ఆరాధనలు ఉన్నాయి. బహుశా ఈ సాధనాలు ఉపయోగించగల ఒక కుటుంబ ఆరాధన క్రమం ఇది:

1. ఒక పాట పాడాలి.
2. అపొస్తలుల విశ్వాస ప్రమాణం చదవాలి.
3. ప్రశ్నోత్తరాలలో ఒక భాగం కంఠస్తం చేసేలా చూడాలి.
4. బైబిల్లో ఒక అధ్యాయం లేక ఒక భాగం చదవాలి (మత్తయి, మార్కు, లూకా, మరియు యోహాను సువార్తలతో మొదలుపెట్టాలి.)
5. కలిసి ప్రార్థించాలి. ప్రార్థించే ముందు, ఏ విషయం గురించి ప్రార్థించాలో కుటుంబ సభ్యుల్ని అడగాలి. ("మీ కోసం యేమని ప్రార్థించాలి?" మరియు "ఇతరుల కోసం యేమని ప్రార్థించాలి" అని అడగొచ్చు)
6. పరలోక ప్రార్థనతో ముగించాలి.

# సాధనం 1

# చిన్న పిల్లలకు ప్రశ్నోత్తరాలు

## మొదటి ప్రశ్నలు

1. అమ్మ, నాన్న కంటే మిమ్మల్ని ఎవరు ఎక్కువ ప్రేమిస్తారు?

   జవాబు: దేవుడు

2. దేవుడు నిన్ను ఎందుకు చేశాడు?

   జవాబు: సంతోషంగా ఉండడానికి.

3. ఎలా సంతోషంగా ఉండగలవు?

   జవాబు: దేవుణ్ణి ప్రేమించడం ద్వారా

4. మరేదైనా నిన్ను ఎల్లప్పుడు సంతోషపెట్టగలదా?

   జవాబు: లేదు

## దేవుడు

5. ఎంతమంది దేవుళ్లు ఉన్నారు?

   జవాబు: ఒక్కడే

6. దేవునిలో ఎంతమంది వ్యక్తులు ఉన్నారు?

జవాబు: ముగ్గురు

7. దేవునిలో మొదటి వ్యక్తి ఎవరు?

జవాబు: తండ్రి

8. దేవునిలో రెండవ వ్యక్తి ఎవరు?

జవాబు: కుమారుడు

9. దేవునిలో మూడవ వ్యక్తి ఎవరు?

జవాబు: పరిశుద్ధాత్ముడు

## సృష్టి

10. సమస్తం ఎవరు సృష్టించారు?

జవాబు: తండ్రియైన దేవుడు

11. దేవుడు సమస్తాన్ని ఎవరి ద్వారా సృజించాడు?

జవాబు: కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు

12. దేవుడు సమస్తాన్ని ఎలా సృష్టించగలిగాడు?

జవాబు: ఆయన సర్వశక్తిమంతుడు.

## మానవత్వం

13. దేవుడు నిన్ను ఎలా చేశాడు?

    జవాబు: ఆయన స్వరూపంలో

14. ఇది నిన్నెలా ఆదరిస్తుంది?

    జవాబు: నేను దేవునికి సంబంధించిన వ్యక్తిని.

15. అందరూ దేవుని స్వరూపంలో సృజించబడ్డారు గనుక మనం వాళ్లని ఎలా చూడాలి?

    జవాబు: కనికరంతో, గౌరవంతో

## పాపం

16. మొట్టమొదటి స్త్రీ పురుషులెవరు?

    జవాబు: ఆదాము, హవ్వ

17. ఆదాము, హవ్వ ఏం చేశారు?

    జవాబు: పాపం చేశారు.

18. పాపం అంటే ఏంటి?

    జవాబు: దేవుని మాట వినకపోవడం

19. పాప ఫలితం ఏంటి?

జవాబు: మరణం

## శరీరధారణ

20. పాపం, మరణం నుండి మనల్ని విడిపించడానికి దేవుడు ఎవర్ని పంపాడు?

జవాబు: ఆయన అద్వితీయ కుమారుడ్ని.

21. దేవుని కుమారుడు ఎవరు?

జవాబు: యేసుక్రీస్తు

22. యేసు తల్లి ఎవరు?

జవాబు: కన్యయైన మరియ

23. మరియకు శిశువైన యేసును అనుగ్రహించింది ఎవరు?

జవాబు: పరిశుద్ధాత్ముడు

## ప్రాయశ్చిత్తం

24. యేసు ఎలా చనిపోయాడు?

జవాబు: సిలువవేయబడి.

25. యేసు ఎందుకు చనిపోయాడు?

జవాబు: మన పాపాల నిమిత్తం

26. మూడవ రోజు ఏం జరిగింది?

జవాబు: ఆయన తిరిగి లేచాడు.

27. యేసు చనిపోయి, తిరిగి లేచాడు గనుక, మనం ఏం నమ్ముతాం?

జవాబు: ఆయనే ప్రభువని.

**రక్షణ**

28. యేసు ఎక్కడికి వెళ్లాడు?

జవాబు: పరలోకంలో తన తండ్రి దగ్గరకు

29. యేసు ఇప్పుడు ఏం చేస్తున్నాడు?

జవాబు: రాజుగా పాలిస్తున్నాడు

30. యేసు మళ్ళీ ఎందుకు వస్తున్నాడు?

జవాబు: అందరికి తీర్పుతీర్చడానికి

31. రక్షించబడడానికి నువ్వు ఏం చెయ్యాలి?

జవాబు: యేసును నమ్మాలి.

32. పాపం చేస్తే నువ్వు ఏం చెయ్యాలి?

జవాబు: దేవునికి క్షమాపణ చెప్పాలి.

## పరిశుద్ధాత్ముడు మరియు సంఘం

33. మనల్ని రక్షించడానికి దేవుడు ఇంకెవరిని పంపాడు?

జవాబు: పరిశుద్ధాత్మని

34. పరిశుద్ధాత్ముడు నీ కోసం ఏం చేస్తాడు?

జవాబు: సహాయం చేస్తాడు

35. పరిశుద్ధాత్ముడు నీకు ఎలా సహాయం చేస్తాడు?

జవాబు: సంఘం ద్వారా

36. సంఘం అంటే ఏంటి?

జవాబు: దేవుని కుటుంబం

37. సంఘంలో నువ్వు ఎలా చేరతావు?

జవాబు: బాప్తిస్మం ద్వారా

## ఆదరణ

38. నువ్వు భయపడాలా?

    జవాబు: లేదు

39. ఎందుకు భయపడకూడదు ?

    జవాబు: దేవుడు నాతో ఉన్నాడు.

40. నువ్వు దేవుణ్ణి చూడగలవా?

    జవాబు: లేదు

41. దేవుడు నిన్ను చూడగలడా?

    జవాబు: అవును

## పరిశుద్ధపరచబడడం

42. నువ్వు ఎవరిలా ఉండాలని దేవుడు కోరుతున్నాడు?

    జవాబు: యేసు

43. మొదటి నాలుగు ఆజ్ఞల్లో నీ పట్ల దేవుని చిత్తం ఏంటి?

    జవాబు: దేవుణ్ణి ప్రేమించడం

44. చివరి ఆరు ఆజ్ఞల్లో నీ పట్ల దేవుని చిత్తం ఏంటి?

జవాబు: నా పొరుగువాణ్ణి ప్రేమించడం

45. నువ్వు ఎవరికి లోబడాలని దేవుడు కోరుతున్నాడు?

జవాబు: అమ్మ, నాన్న

46. ప్రార్థన అంటే ఏంటి?

జవాబు: దేవునితో మాట్లాడడం

47. యేసు మనకు ఎలా ప్రార్థించాలని నేర్పాడు?

జవాబు: పరలోక ప్రార్థన

48. దేవుడు నీతో ఎలా మాట్లాడతాడు?

జవాబు: బైబిలు ద్వారా

49. బైబిలు అంటే ఏంటి?

జవాబు: దేవుని వాక్యం

## యుగాంత విషయాలు

50. దేవుడు వేటిని క్రొత్తగా చేస్తున్నాడు?

జవాబు: సమస్తం

51. దేవుడు మృతుల్లో నుండి ఏం లేపుతాడు?

జవాబు: మన శరీరాలు

52. మనం ఇప్పుడు ఏం ఆనందిస్తున్నాం మరియు నిరంతరం ఏం ఆనందించబోతున్నాం?

జవాబు: నిత్యజీవం

## పది ఆజ్ఞలు (సరళంగా)

నిన్ను రక్షించిన నీ దేవుడైన యెహోవాను నేనే.

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.
2. నువ్వు విగ్రహాన్ని చేసుకోకూడదు.
3. నీ దేవుడైన యెహోవా నామాన్ని వ్యర్థంగా పలుకకూడదు.
4. విశ్రాంతి దినాన్ని పరిశుద్ధంగా ఆచరించడం మరచిపోవద్దు.
5. నీ తల్లిని, నీ తండ్రిని గౌరవించాలి.
6. నువ్వు నరహత్య చేయకూడదు.
7. నువ్వు వ్యభిచారం చేయకూడదు.
8. నువ్వు దొంగతనం చేయకూడదు.
9. నువ్వు అబద్ధం చెప్పకూడదు.
10. నువ్వు ఏది ఆశించకూడదు.

# సాధనం 2

# పిల్లలకు ప్రశ్నోత్తరాలు

**బైబిలు గురించి ప్రశ్నలు**

1. దేవుణ్ణి ఎలా ప్రేమించాలో, ఆయనకు ఎలా లోబడాలో మనం ఎక్కడ నేర్చుకుంటాం?

   జవాబు: బైబిల్లో

2. బైబిలు అంటే ఏంటి?

   జవాబు: దేవుడు-ప్రేరేపించిన 66 పుస్తకాలు దేవుని గురించి బోధిస్తాయి అలాగే, ఆయన పరిశుద్ధంగా ఉన్నట్లు మనం ఎలా పరిశుద్ధులుగా ఉండాలో బోధిస్తాయి

3. బైబిలు ఎవరు రాశారు?

   జవాబు: సుమారు 1,600 సంవత్సరాల కాలంలో దేవుని నడిపింపులో, ప్రేరేపించబడిన 40 కంటే ఎక్కువ మంది వ్యక్తులు రాశారు.

4. బైబిల్లో ధర్మశాస్త్రంగా పిలువబడే ఐదు పుస్తకాల పేర్లు చెప్పండి.

జవాబు: ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము

5. ధర్మశాస్త్ర సందేశం ఏంటి?

జవాబు: దేవుడు పరిశుద్ధుడు, మనం ఆయనవలే ఉండాలని కోరుతున్నాడు.

6. పాత నిబంధన చారిత్రక పుస్తకాల పేర్లు పేర్కొనండి.

జవాబు: యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, 1 మరియు 2 సమూయేలు, 1 మరియు 2 రాజులు, 1 మరియు 2 దినవృత్తాంతములు, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు

7. చారిత్రక పుస్తకాల సందేశం ఏంటి?

జవాబు: మనం పూర్ణ హృదయంతో దేవుణ్ణి వెంబడించినప్పుడు మేలు జరుగుతుంది. వెంబడించనప్పుడు కీడు జరుగుతుంది.

8. పాత నిబంధనలో కావ్య పుస్తకాల పేర్లు తెలపండి.

జవాబు: యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతము

9. కావ్య పుస్తకాల సందేశం ఏంటి?

జవాబు: అన్ని పరిస్థితుల్లో దేవుణ్ణి వెదకినప్పుడే మనం ధన్యులం.

10. పాత నిబంధనలో పెద్ద ప్రవక్తల పుస్తకాల పేర్లు తెలపండి.

జవాబు: యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు

11. పాత నిబంధనలో చిన్న ప్రవక్తల పుస్తకాల పేర్లు తెలపండి.

జవాబు: హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ

12. వీటిని "చిన్న"ప్రవక్తలు అని ఎందుకు పిలుస్తారు?

జవాబు: ఇవి పెద్ద ప్రవక్తల పుస్తకాల కంటే చిన్నగా ఉంటాయి.

13. ప్రవక్తల సందేశం ఏంటి?

జవాబు: ధర్మశాస్త్రం యొద్దకు, దేవుని ప్రేమ దగ్గరికి తిరిగి రావాలి.

14. క్రొత్త నిబంధనలో సువార్తల పేర్లు చెప్పండి.

జవాబు: మత్తయి, మార్కు, లూకా, మరియు యోహాను

15. సువార్తల సందేశం ఏంటి?

జవాబు: యేసు మన కోసం వచ్చాడు, జీవించాడు, మరణించాడు మరియు తిరిగిలేచాడు.

16. యేసు పునరుత్థానం తర్వాత, ఆది సంఘ చరిత్రను తెలియజేసే పుస్తకం పేరు చెప్పండి.

జవాబు: అపొస్తలుల కార్యములు

17. అపొస్తలుల కార్యముల గ్రంథ సందేశం ఏంటి ?

జవాబు: సంఘంలోకి పరిశుద్ధాత్ముడు వచ్చాడు, దేవుని వాక్యం విస్తరించింది.

18. పౌలు పత్రికలు పేర్కొనండి.

జవాబు: రోమా, 1 మరియు 2 కొరింథీ, గలతీ, ఎఫెసీ, ఫిలిప్పీ, కొలొస్స, 1 మరియు 2 థెస్సలో, 1 మరియు 2 తిమోతికి, తీతుకు, ఫిలేమోనుకు

19. పౌలు పత్రికల సందేశం ఏంటి?

జవాబు: దేవుని కృపలో, ఆయన నీతిలో జీవించడం.

20. సాధారణ పత్రికలు పేర్కొనండి.

జవాబు: హెబ్రీ, యాకోబు, 1 & 2 పేతురు, 1, 2 & 3 యోహాను, మరియు యూదా

21. సాధారణ పత్రికల సందేశం ఏంటి?

జవాబు: దేవుని ప్రజలుగా లోకంలో ఎలా జీవించాలి

22. బైబిల్లో చివరి పుస్తకం పేరు చెప్పండి.

జవాబు: ప్రకటన గ్రంథం

23. ప్రకటన గ్రంథం సందేశం ఏంటి?

జవాబు: యేసు రాజులరాజు మరియు ఆయన జయించిన తన సంఘం కోసం త్వరగా వస్తున్నాడు.

24. బైబిల్లో 66 పుస్తకాల పేర్లు తెలపండి.

జవాబు:

పాత నిబంధన

ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము, యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, 1 మరియు 2

సమూయేలు, 1 మరియు 2 రాజులు, 1 మరియు 2 దినవృత్తాంతములు,

ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు,

యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతము,

యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు,

హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము,

హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ

క్రొత్త నిబంధన

మత్తయి, మార్కు, లూకా, యోహాను, అపొస్తలుల కార్యములు,

రోమా, 1 & 2 కొరింథీ,

గలతీ, ఎఫెసీ, ఫిలిప్పీ, కొలొస్స,

1 & 2 థెస్సలొ, 1 & 2 తిమోతికి, తీతుకు,

ఫిలేమోనుకు, హెబ్రీ, యాకోబు, 1 & 2 పేతురు,

1, 2 & 3 యోహాను, యూదా, ప్రకటన గ్రంథం

25. దేవుడు-ప్రేరేపించిన ఈ 66 పుస్తకాల సందేశం ఏంటి?

జవాబు: అవి దేవుని గురించి బోధిస్తాయి, ఆయన పరిశుద్ధుడైయున్నట్టుగా మనం ఎలా పరిశుద్ధంగా ఉండాలో బోధిస్తాయి; మనం విమోచించబడి, యేసుక్రీస్తు స్వరూపంలోకి ఎలా మార్చబడతామో కూడా బోధిస్తాయి.[1]

## పది ఆజ్ఞలు గురించిన ప్రశ్నలు

26. దేవుని ఆజ్ఞ అంటే ఏంటి?

జవాబు: దేవుడు ఎవరనే చిత్రం మరియు మనం ఏం అవుతామనే వాగ్దానం.

27. బైబిల్లో పది ఆజ్ఞలు ఎక్కడ ఉన్నాయి?

జవాబు: నిర్గమకాండము 20:1-17లో

28. పది ఆజ్ఞలు అంటే ఏంటి?

జవాబు: సీనాయి పర్వతంపై దేవుని ప్రజలకు ఇవ్వబడిన ఆజ్ఞలు

---

[1] "మనం విమోచించబడి, యేసుక్రీస్తు స్వరూపంలోకి ఎలా మార్చబడతామో" అనే మాట మూల జవాబుకు అదనంగా చేర్చబడింది.

29. పది ఆజ్ఞలు ఎవరు ఇచ్చారు?

జవాబు: దేవుడు

30. పది ఆజ్ఞలు ఎవరు పొందుకున్నారు?

జవాబు: మోషే

31. మొదటి ఆజ్ఞ, “నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.” ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: మనం ఎల్లప్పుడు దేవునికి ప్రథమ స్థానం ఇవ్వాలి.

32. రెండవ ఆజ్ఞ, “విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు...” ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: దేవుణ్ణి తప్ప మరి దేనినైనా అరాధించడం తప్పు.

33. మూడవ ఆజ్ఞ, “నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు...” ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: మనం దేవుని గురించిన ప్రస్తావనను అత్యంత గౌరవంగా చూడాలి.

34. నాల్గవ ఆజ్ఞ, “విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము...” ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: ఆదివారం దేవుణ్ణి ఆరాధించి, విశ్రమించాలి.

35. ఐదవ ఆజ్ఞ, "నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము..." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: మనం తల్లిదండ్రులను ప్రేమించాలి, వాళ్లకి లోబడాలి.

36. ఆరవ ఆజ్ఞ, "నరహత్య చేయకూడదు." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: ఇతరుల్ని అన్యాయంగా చంపకూడదు.

37. ఏడవ ఆజ్ఞ, "వ్యభిచరింపకూడదు." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: లైంగిక సంబంధం కేవలం వైవాహిక జీవితానికే పరిమితం.

38. ఎనిమిదవ ఆజ్ఞ, "దొంగిలకూడదు." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: మనవి కాని వస్తువులు మనం తీసుకోకూడదు.

39. తొమ్మిదవ ఆజ్ఞ, "నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: ఎల్లప్పుడు సత్యం మాట్లాడాలి.

40. పదియవ ఆజ్ఞ, "ఆశింపకూడదు..." ఈ ఆజ్ఞ అర్థం ఏంటి?

జవాబు: దేవుడు మనకిచ్చిన వాటితో తృప్తిపడాలి.

41. ఏవి రెండు గొప్ప ఆజ్ఞలని యేసు చెప్పాడు?

జవాబు: నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది; మరియు నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది.

42. ఈ ఆజ్ఞలన్ని మనకు ఎందుకు ముఖ్యం?

జవాబు: పరిశుద్ధుడైన దేవుడు మన నుండి ఆశించే జీవితం గురించి అవి వివరిస్తాయి.

**అదనపు ప్రశ్న**: నిర్గమకాండము 20:1-17**లో ఇవ్వబడిన పది ఆజ్ఞలు అన్నిటిని రాయండి.**

## పరలోక ప్రార్థన గురించిన ప్రశ్నలు

43. మొదట పరలోక ప్రార్థన చేసింది ఎవరు?

జవాబు: యేసు, ఆయన తన పన్నెండుగురు శిష్యులకు ఎలా ప్రార్థించాలో నేర్పినప్పుడు చేశాడు.

44. బైబిల్లో పరలోక ప్రార్థన ఎక్కడ ఉంది?

జవాబు: మత్తయి 6:9-13లో.

45. పరలోక ప్రార్థనలో మాటలు ఏవి?

జవాబు:

పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక.

నీ రాజ్యము వచ్చుగాక. నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక.

మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.

మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.

మమ్మును శోధనలోకి తేక,దుష్టునినుండి మమ్మును తప్పించుము.

ఏలయనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరం నీపై ఉన్నావు తండ్రి. ఆమెన్.

46. దీని అర్థం ఏంటి: “నీ నామము పరిశుద్ధపరచబడుగాక”

జవాబు: మనం పరిశుద్ధుడైన మన దేవుణ్ణి ఘనపరచాలి, ప్రేమించాలి.

47. దీని అర్థం ఏంటి: "నీ రాజ్యము వచ్చుగాక"

జవాబు: దేవుడు మన రాజు. లోకంలో ఉన్నవారంతా ఆయన్ను రాజుగా తెలుసుకోవాలని మనం ఆశించాలి

48. దీని అర్థం ఏంటి: "నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక"

జవాబు: దేవుడు ఆశించు ప్రతిదీ మనం ఆశించాలి.

49. దీని అర్థం ఏంటి: "మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము"

జవాబు: మనం మన అవసరాలు తీర్చమని దేవుణ్ణి అడుగుతాం .

50. దీని అర్థం ఏంటి: "మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము"

జవాబు: మనం ఇతరులను క్షమించినట్లుగా, మనల్ని క్షమించమని దేవుణ్ణి అడుగుతాం.

51. దీని అర్థం ఏంటి: "మమ్ము్మను శోధనలోకి తేక, దుష్టునినుండి మమ్ము్మను తప్పించుము"

జవాబు: సమస్త పాపం నుండి కాపాడుమని దేవుణ్ణి అడుగుతాం.

52. దీని అర్థం ఏంటి: "ఏలయనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరం నీపై ఉన్నావు తండ్రి"

జవాబు: దేవుడు పరలోకాన్ని భూలోకాన్ని నిరంతరం ఏలుబడి చేసే సర్వశక్తిమంతుడైన రాజు.

53. పరలోక ప్రార్థన ఎందుకు ముఖ్యం?

జవాబు: మన పరిశుద్ధుడైన తండ్రిగా దేవుని మీద దృష్టిపెట్టడానికి మనకు సహాయం చేస్తుంది.

## ధన్యతలు గురించిన ప్రశ్నలు

54. ధన్యతలు అంటే ఏంటి?

జవాబు: పరిశుద్ధమైన ప్రవర్తన గురించి యేసు చేసిన బోధ

55. ధన్యతలు ఎక్కడ ఉన్నాయి?

జవాబు: మత్తయి 5:3-10లో.

56. ధన్యతలు ఏంటో తెలపండి.

జవాబు:

ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.

సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.

కనికరముగలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు.

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

సమాధానపరచువారు ధన్యులు ; వారు దేవుని కుమారు లనబడుదురు.

నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

57. ఆత్మ విషయమై దీనులైనవారు అంటే అర్థం ఏంటి?

జవాబు: పాపం చేశానని ఒప్పుకుని, దేవుని సహాయ అవసరమని గుర్తించినవారు

58. దుఖం అంటే అర్థం ఏంటి?

జవాబు: దేవుణ్ణి బాధించే విషయాలు గురించి బాధపడడం.

59. సాత్వికం అంటే అర్థం ఏంటి?

జవాబు: మీ జీవితం దేవుని అధీనంలో పెట్టడం

60. నీతి కొరకు ఆకలిదప్పులు అంటే అర్థం ఏంటి?

జవాబు: మీ జీవితంలో దేవుని ప్రామాణికతల కోసం నిజంగా ఆశించడం.

61. కనికరం అంటే అర్థం ఏంటి?

జవాబు: అందరిపట్ల కరుణ చూపడం.

62. హృదయశుద్ధి అంటే ఏంటి?

జవాబు: పూర్ణహృదయంతో దేవుణ్ణి ప్రేమించడం

63. సమాధానపరచువారు అంటే అర్థం ఏంటి?

జవాబు: దేవునితో, తోటివారితో స్నేహంగా ఉండడానికి ప్రజలకు సహాయం చేయడం.

64. నీతి నిమిత్తం హింసింపబడడం అంటే అర్థం ఏంటి?

జవాబు: దేవుని రాజ్యం కోసం సంతోషంగా శ్రమపొందడం

## దేవుని గురించి ప్రశ్నలు

65. ఎంతమంది దేవుళ్లు ఉన్నారు?

జవాబు: ఒకే దేవుడు ఉన్నాడు.

66. ఒకే దేవునిలో ఎంతమంది వ్యక్తులు ఉన్నారు?

జవాబు: ముగ్గురు—తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, మరియు పరిశుద్ధాత్ముడైన దేవుడు.

67. ఏ పదం దేవుణ్ణి ఉత్తమంగా వర్ణిస్తుంది?

జవాబు: దేవుడు పరిశుద్ధుడు.

68. దేవుని వయస్సు ఎంత?

జవాబు: దేవుడు నిత్యుడు. ఎల్లప్పుడు ఉన్నవాడు. ఎల్లప్పుడు ఉండువాడు.

69. దేవుడు ఎక్కడ ఉన్నాడు?

జవాబు: దేవుడు ఉండాలనుకునే ప్రతిచోట ఉన్నాడు.

70. దేవుడు ఏం చేయగలడు?

జవాబు: దేవుడు చేయాలనుకున్న ప్రతిదీ చేయగలడు

71. దేవునికి ఏం తెలుసు?

జవాబు: దేవునికి తెలుసుకోవాలనుకున్న ప్రతిదీ తెలుసు.

72. దేవుని కంటే శక్తిగలది ఏదైనా ఉందా?

జవాబు: లేదు

73. దేవుడు సృష్టికర్త. ఆయన ఏం సృజించాడు?

జవాబు: సమస్తం

74. దేవుడు నిన్ను ఎందుకు సృజించాడు?

జవాబు: ఆయన నన్ను ప్రేమిస్తున్నాడు, నాయందు ఆనందిస్తాడు.

## మానవాళి, పాపం మరియు రక్షణ గురించిన ప్రశ్నలు

75. స్త్రీ పురుషులు అంటే ఏంటి?

జవాబు: దేవుణ్ణి ఎరిగి, ఆయన్ని ప్రేమించ గలిగే వ్యక్తులు.

76. మన మొదటి తల్లిదండ్రులెవరు?

జవాబు: ఆదాము, హవ్వ

77. జంతువులన్నిటి నుండి ఆదాము, హవ్వను వేరు చేసింది ఏంటి?

జవాబు: ఆదాము, హవ్వకు ఆత్మ ఉంది. జంతువులకు లేదు.

78. నీకు ఆత్మ ఉందా?

జవాబు: అవును, ఎప్పుడూ చనిపోని ఆత్మ నాకు ఉంది.

79. పాపం అంటే ఏంటి?

జవాబు: (ప్రధానంగా) తెలిసిన దేవుని ధర్మశాస్త్రానికి అవిధేయత చూపడం.

80. పాపం ఏం చేస్తుంది?

జవాబు:దేవునితో మనకున్న సంబంధానికి హాని కలిగిస్తుంది

81. మొదట పాపం చేసింది ఎవరు?

జవాబు: ఆదాము, హవ్వ

82. ఆదాము, హవ్వ ఏం తప్పు చేశారు?

జవాబు: దేవుడు తినవద్దని చెప్పిన పండు తిని, ఆయనతో సంబంధం తెంచుకున్నారు.

83. పాపం చేయమని ఆదాము, హవ్వను ఎవరు శోధించారు?

జవాబు: సాతాను

84. ఆ పాపం వల్ల మనం ఎలా ప్రభావితమయ్యాం?

జవాబు: ఆదాము, హవ్వ పాపాన్ని మానవులందరికీ ఇచ్చారు; మనందరం పాపులుగా పుట్టాం.

85. పాపులు దేనికి అర్హులు?

జవాబు: దేవుని శిక్షకు, మరణానికి

86. మనం (ఉద్దేశ్యపూర్వక) పాపులుగా పరలోకానికి వెళ్లగలమా?

జవాబు: లేదు

87. మనం చనిపోయినప్పుడు పరలోకానికి వెళ్లకపోతే, మరెక్కడికి వెళ్తాం?

జవాబు: నరకానికి

88. రక్షణ అంటే ఏంటి?

జవాబు: మన పాపాలు క్షమించబడడం (యేసు మరణం, సమాధి మరియు పునరుత్థానంలో విశ్వాసముంచడం ద్వారా) మరియు దేవుణ్ణి ప్రేమించడం

89. మనకు రక్షణ ఎందుకు అవసరం?

జవాబు: మనందరం పాపులం

90. రక్షణకు ఏం అవసరం?

జవాబు: క్రీస్తుయేసునందు విశ్వాసం ద్వారా కృపచేతనే మనం రక్షించబడ్డాం.

91. రక్షణ పొందుకోవడానికి మరో మార్గం ఉందా?

జవాబు: లేదు, కేవలం క్రీస్తుయేసునందు విశ్వాసం ద్వారా కృప చేతనే మనం రక్షణ పొందుకోగలం.

92. మనం పాపం నుండి రక్షించబడినప్పుడు, ఏం జరుగుతుంది?

జవాబు: మనం దేవుణ్ణి ప్రేమిస్తాం, మన పొరుగువారిని ప్రేమిస్తాం మరియు ఆయన్ని సంతోషపెట్టాలనే ఆశ పెంపొందించుకుంటాం.

## యేసు గురించిన ప్రశ్నలు

93. యేసు ఎవరు?

జవాబు: యేసు, మానవునిగా మారిన దేవుడు, మన రక్షకుడు.

94. రక్షకుడు ఎవరు?

జవాబు: మన పాపం నుండి మనల్ని రక్షించిన ఏకైక వ్యక్తి.

95. యేసు, మానవుడా లేక దేవుడా?

జవాబు: ఆయన పరిపూర్ణ మానవుడు, పరిపూర్ణ దేవుడు.

96. యేసు పుట్టుకలో ప్రత్యేకత ఏంటి?

జవాబు: ఆయన పరిశుద్ధాత్మని ద్వారా కన్య మరియ గర్భమున పుట్టాడు.

97. సుమారు 2,000 సంవత్సరాల క్రితం జీవించినప్పుడు, యేసు ఏం చేశాడు?

జవాబు: తన శిష్యులకు బోధించాడు, పేదలపై శ్రద్ధ చూపించాడు, మన పాపాలకు ప్రాయశ్చిత్తంగా సిలువలో మరణించాడు.

98. మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయడం అంటే ఏంటి?

జవాబు: దీని అర్థం ఏమిటంటే, మనం దేవునితో సంబంధం కలిగి ఉండటానికి వీలుగా, మనకు రావలసిన శిక్షను యేసు సిలువపై మరణించడం ద్వారా భరించాడు.

99. యేసు మరణించిన తర్వాత ఏం జరిగింది?

జవాబు: సమాధిలో పెట్టబడిన తర్వాత, ఆయన తిరిగి లేచి, మరణాన్ని ఓడించాడు.

## పరిశుద్ధాత్ముని గురించిన ప్రశ్నలు

100. పరిశుద్ధాత్ముడు ఎవరు?

జవాబు: త్రిత్వంలో మూడవ వ్యక్తి.

101. యేసు వాగ్దానం చేసినట్లుగా పరిశుద్ధాత్ముడు ఎప్పుడు వచ్చాడు?

జవాబు: యేసు తిరిగిలేచిన యాభై రోజుల తర్వాత, పెంతెకొస్తు అను యూదుల పండుగ రోజున వచ్చాడు.

102. పెంతెకొస్తు అంటే ఏంటి?

జవాబు: సంఘం పుట్టిన దినం, ఆ రోజు పరిశుద్ధాత్ముడు విశ్వాసులందరిపై కుమ్మరించబడ్డాడు.

103. ఇప్పుడు పరిశుద్ధాత్ముడు ఏం చేస్తున్నాడు?

జవాబు: విశ్వాసుల్ని పరిశుద్ధులుగా చేస్తున్నాడు.

104. పరిశుద్ధాత్ముడు ప్రజల్ని ఎలా పరిశుద్ధపరుస్తాడు?

జవాబు: ప్రజల పాపాల్ని ఒప్పింపజేసి, శుద్ధి చేస్తాడు, బోధిస్తాడు మరియు నడిపిస్తాడు, ఆత్మీయ శక్తిని ఇస్తాడు, అలాగే ఆత్మీయ వరాలు, ఆత్మ ఫలం అనుగ్రహిస్తాడు.

105. ఆత్మ ఫలం అంటే ఏంటి?

జవాబు: ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయా ళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.

106. ఆత్మీయ వరం అంటే ఏంటి?

జవాబు: గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి పరిశుద్ధాత్ముడు మనకు అనుగ్రహించే సామర్థ్యం.

107. గొప్ప ఆజ్ఞ అంటే ఏంటి?

జవాబు: కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయండి, వారికి బాప్తిస్మం ఇవ్వండి మరియు నా బోధలు గైకొనవలెనని వారికి బోధించండి అని యేసు తన శిష్యులకు ఇచ్చిన సూచనలు.

108. ఆత్మ సాక్ష్యం అంటే ఏంటి?

జవాబు: మన విశ్వాసం దేవునిని సంతోషపెడుతుందని అంతరంగంలో గ్రహించడం

109. పరిశుద్ధాత్ముడు నాకు ఎలా సహాయం చేస్తాడు?

జవాబు: పూర్ణహృదయంతో దేవుణ్ణి, ఆయన చిత్తాన్ని ప్రేమించడంలో సహాయం చేస్తాడు.

110. "పరిపూర్ణ"క్రైస్తవుడు అంటే అర్థం ఏంటి?

జవాబు: పూర్ణ హృదయంతో, పూర్ణ మనసుతో మరియు పూర్ణ బలముతో దేవుణ్ణి ప్రేమించడం.

## యుగాంత విషయాలను గురించిన ప్రశ్నలు

111. యేసు ఏదొక రోజు వ్యక్తిగతంగా, దృశ్య రూపంలో తిరిగి వస్తాడా?

జవాబు: అవును.

112. యేసు ఎందుకు తిరిగి వస్తాడు?

జవాబు: ఆయన తన సంఘాన్ని తన కోసం పొందుకోడానికి వస్తాడు.

113. ఇది ఎప్పుడు జరుగుతుంది?

జవాబు: ఎప్పుడు జరుగుతుందో మనకు తెలీదు గనుక ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి.

114. మనం ఎలా సిద్ధపడగలం?

జవాబు: ప్రతి క్షణం దేవునితో ప్రేమపూర్వక సహవాసంలో జీవించడం ద్వారా సిద్ధపడగలం.

115. యేసు తిరిగి వచ్చినప్పుడు ఏం జరుగుతుంది?

జవాబు: ప్రజలందరికీ తీర్పు తీర్చబడుతుంది, తుదకు సాతానుడు ఓడించబడతాడు.

116. సాతానుడు ఓడించబడిన తర్వాత ఏం జరుగుతుంది?

జవాబు: మనం నిత్యం దేవుణ్ణి ప్రేమిస్తాం, ఆయనయందు ఆనందిస్తాం.

## కంఠస్తం చేయవలసిన లేఖన భాగాలు

- నిర్గమ 19:3-6
- నిర్గమ 20:1-17 – పది ఆజ్ఞలు
- ద్వితీయో 6:4-9
- కీర్తన 1
- కీర్తన 23
- కీర్తన 24
- కీర్తన 121
- కీర్తన 139
- మత్తయి 7:21-27
- మత్తయి 28:18-20
- యోహాను 3:16-211 కొరింథీ 13:1-13
- గలతీ 5:16-25
- ఎఫెసీ 6:10-17
- ఫిలిప్పీ 2:5-11
- హెబ్రీ 12:1-3
- 1 పేతురు 2:9-12
- ప్రకటన గ్రంథం 21:4-8

# తల్లిదండ్రులకు: సాధనం 3

## ఈ సాధనం ఉద్దేశ్యం

ఈ సాధనం సామెతలు గ్రంథం నుండి జీవితానికి ఉపయోగపడే సూత్రాలు అందిస్తుంది, వీటిని కుటుంబంలో లేక పాఠశాలలో, లేక ఇతర అధ్యయన సందర్భాల్లో ఉపయోగించవచ్చు. ఈ మెటీరియల్‌ని ఒకేసారి, ఒకే పాఠంగా బోధించడానికి రూపొందించలేదు. ప్రతిరోజు ఒకటి లేక రెండు సూత్రాలు బోధించడం, చర్చించడం మంచిది.

## బోధనా పద్ధతి

(1) సూత్రానికి సంబంధించిన వచనాన్ని ఎవరైనా చదవాలి. ఒకవేళ ఎక్కువ వచనాలు ఉంటే, తల్లి లేక తండ్రి/బోధకుడు ఏది ఉపయోగించాలో ఎన్నుకోవచ్చు.

(2) వచనంలోని పదాల్ని, వాక్యాల్ని శ్రోతలు సరిగా అర్థం చేసుకున్నారో లేదో తల్లిదండ్రులు/బోధకుడు నిర్ధారించుకోవాలి.

(3) ఆ తర్వాత, తల్లిదండ్రులు/ బోధకుడు, వచనం ఆధారంగా సూత్రాన్ని పంచుకోవచ్చు.

(4) ఆ సూత్రం ఏ జీవిత పరిస్థితికి వర్తిస్తుందో తల్లిదండ్రులు/ బోధకుడు, ఇతరులు వివరించవచ్చు.

## సామెతలు గ్రంథంలో భావనలు

సామెతలు గ్రంథంలో *దేవునియందలి భయభక్తులు* అనేది ఒక ముఖ్య విషయం. దేవునికి సరిగా భయభక్తులు చూపడం అంటే మూడు విషయాలు తెలుసుకోవడం: ఆయన ఎవరు, మనం ఆయనకు విధేయత చూపాలి మరియు అవిధేయత చూపితే తీర్పు తీర్చబడతాం.

సామెతలు గ్రంథంలో *జ్ఞానం* ప్రధాన విషయం. *జ్ఞానం* కలిగియుండడమంటే, దేవుని ఆలోచనలు మరియు విలువలు అనుసరించడమని అర్థం. దేవుడు ప్రతి విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూస్తాడు కాబట్టి, దేవుడు చెప్పింది నమ్మి, ఆయన మార్గాన్ని అనుసరించినప్పుడు మనం జ్ఞానులమౌతాం.

తల్లిదండ్రులు, బోధకులు సామెతలు గ్రంథంలోని సూత్రాల్ని అనుసరించడానికి వ్యక్తిగతంగా సమర్పించుకోవాలి. తమ జీవితాల్లో వాటిని పాటించాలి. వాళ్ల పిల్లలకు, విద్యార్థులకు బోధించాలి, ఆపై జీవిత పరిస్థితుల్లో వాటిని ఎలా అన్వయించాలో చూడాలి.

# సాధనం 3

# సామెతల గ్రంథంనుండి సూత్రాలు

1. నేను చేయగల అత్యంత ముఖ్యమైన పని, దేవుని జ్ఞానం నేర్చుకోవడం (సామెతలు 2:4-5, సామెతలు 4:5).
2. నేను వినే ప్రతిదీ నమ్మకూడదు (సామెతలు 14:15).
3. నేను తీసుకునే నిర్ణయాలన్నిటిలో దేవుని చిత్తాన్ని అనుసరించాలి తద్వారా ఆయన నన్ను నడిపిస్తాడు (సామెతలు 3:5-6).
4. నేను నా తల్లిదండ్రుల ఇచ్చే సలహా, బోధ వినాలి (సామెతలు 1:8).
5. మంచి సలహా నన్ను ఆశీర్వదిస్తుంది, ఇతరులకు సహాయం చేసేలా చేస్తుంది (సామెతలు 10:17).
6. నేను మంచి బోధ విస్మరిస్తే, నాకు ఆపద కలుగుతుంది (సామెతలు 13:18).
7. మంచి బోధ నాకు వృద్ధి కలుగజేస్తుంది (సామెతలు 9:9).
8. నేను దౌర్జన్యంగా లేక మోసపూరితంగా ఉండకూడదని దేవుడు ఆశపడతాడు (సామెతలు 3:31-32).

9. నేను నా హృదయంలో మంచి ఉద్దేశాలు కలిగియుండాలి (సామెతలు 4:23, సామెతలు 12:5).

10. నేను చేసే పనులకు మూల కారణం దేవునికి తెలుసు (సామెతలు 16:2).

11. నేను జ్ఞానాన్ని, దిద్దుబాటును విస్మరిస్తే వెర్రివాడిని అవుతాను (సామెతలు 1:22, సామెతలు 12:1).

12. దేవుని చిత్తాన్ని అనుసరించడం వల్ల అనేక ఆపదల నుండి తప్పించబడతాను (సామెతలు 1:33).

13. దేవుణ్ణి నమ్మడం ద్వారా భయాన్ని వెళ్లగొట్టగలను (సామెతలు 3:25-26).

14. నేను నా సొంత బుద్ధిని, బలాన్ని ఆధారం చేసుకోకుండా దేవుని మీద ఆధారపడాలి.
(సామెతలు 3:7, సామెతలు 11:2, సామెతలు 12:15).

15. నేను పాపాల్ని నిరంతరం దాచిపెట్టలేను (సామెతలు 10:9).

16. దేవుని సూత్రాలు నన్ను కాపాడతాయి, నాకు సహాయం చేస్తాయి (సామెతలు 6:23-24).

17. నేను నా ఆశలు, భావోద్వేగాలు స్వాధీనం చేసుకోగలిగితే నేను బలవంతుడను (సామెతలు 16:32, సామెతలు 25:28).

18. నేను అజాగ్రత్తగా మాట్లాడితే, అది నాకూ, ఇతరులకు హాని చేస్తుంది(సామెతలు 10:8, సామెతలు 10:21).

19. నన్ను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించే వ్యక్తులకు నేను దూరంగా ఉండాలి (సామెతలు 1:10-15, సామెతలు 4:14-15, సామెతలు 14:7, 16).

20. నేను కోరుకునే స్వభావం ఉన్న మిత్రులను ఎన్నుకోవాలి (సామెతలు 13:20).

21. నేను చేసే ప్రతిదీ దేవుడు చూస్తున్నాడు (సామెతలు 5:21, సామెతలు 15:3).

22. నేను నమ్మకంగా, విశ్వాసయోగ్యంగా ఉన్నప్పుడే నా మిత్రులు నాకు విలువిస్తారు (సామెతలు 19:22).

23. నాకు ఇష్టమైన వారితో జీవితం పంచుకోవడం, విలాసవంతమైన జీవితం కంటే గొప్పది (సామెతలు 15:17).

24. నిర్ణయాలు జాగ్రత్తగా పరిశీలించడానికి తగినంత సమయం కేటాయించాలి (సామెతలు 21:5, సామెతలు 19:2).

25. నేను జ్ఞానినైతే, నేను జ్ఞానాన్ని ప్రేమిస్తాను, జాగ్రత్తగా ఉంటాను (సామెతలు 8:12).

26. మద్యపానం చెడ్డ ప్రవర్తన కలిగిస్తుంది కాబట్టి నేను దానికి దూరంగా ఉంటాను (సామెతలు 20:1).

27. నేను ఇతరులపై ప్రతీకారం తీర్చుకోకూడదు, న్యాయం కోసం దేవునిపై ఆధారపడాలి (సామెతలు 20:22).

28. ఇతరులతో పోట్లాడకుండా సమాధానంగా ఉండడానికి ప్రయత్నించాలి (సామెతలు 3:30, సామెతలు 20:3, సామెతలు 10:12).

29. ఇతరుల్ని సమస్యల్లో ఇరికించునట్లుగా అబద్ధం చెప్పకూడదు (సామెతలు 30:10).

30. నేను విశ్వాసయోగ్యుడినైతే, సమస్యలు తెలేత్తేలా రహస్యాలు ఎవరితో పంచుకొనను (సామెతలు 11:13, సామెతలు 20:19).

31. నేను గుణవంతుడనైతే, సత్యం పలుకుతాను. (సామెతలు 13:5, సామెతలు 14:5).

32. జాగ్రత్తగా అలోచించి మాట్లాడాలి (సామెతలు 15:28).

33. కంగారుపడి ఇతరుల్ని విమర్శించకూడదు, ఇతరులతో విభేదించకూడదు (సామెతలు 11:12, సామెతలు 17:27).

34. త్వరగా కోపపడితే, నేను మూర్ఖుడను (సామెతలు 12:16, సామెతలు 14:29).

35. ప్రజలకు హాని కలిగించక, దీవెన కలిగించు మాటలను జాగ్రత్తగా మాట్లాడాలి (సామెతలు 12:18, సామెతలు 12:25, సామెతలు 16:24, సామెతలు 18:21).

36. ఎల్లప్పుడు సత్యమే మాట్లాడాలి (సామెతలు 4:24, సామెతలు 12:17).

37. నేను సలహా ఇచ్చే ముందు, వాస్తవాలు వినాలి (సామెతలు 18:13).

38. నేను ఎక్కువగా మాట్లాడితే, పాపపు మాటలు మాట్లాడతాను (సామెతలు 10:19).

39. నేను పెద్దలకు ప్రత్యేక గౌరవం ఇవ్వాలి (సామెతలు 16:31, సామెతలు 20:29).

40. కనికరం, సత్యం దేవుని ఆశీర్వాదాలతో నన్ను నింపుతాయి మరియు ప్రజలు గౌరవించేలా చేస్తాయి (సామెతలు 3:3-4).

41. దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు గనుక తప్పు చేసినప్పుడు నన్ను క్రమశిక్షణలో పెడతాడు (సామెతలు 3:12).

42. నిర్ణయం తీసుకునే ముందు, దాని ఫలితాలు గురించి ఆలోచించాలి (సామెతలు 22:3).

43. పాపం చేస్తే, బాధాకరమైన ఫలితాలు అనుభవిస్తాను (సామెతలు 6:27).

44. సోమరితనంగా ఉంటే, దోపిడీకి గురైనట్లు కష్టం అనుభవిస్తాను (సామెతలు 6:10-11, సామెతలు 19:15).

45. సోమరిగా ఉండడం నాశనకరమైంది గనుక నేను అలా ఉండకూడదు (సామెతలు 18:9).

46. నేను కష్టపడి, అభివృద్ధి కోసం అవకాశాలు ఉపయోగించుకోవాలి. (సామెతలు 6:6-8, సామెతలు 20:13).

47. జంతువుల పట్ల క్రూరంగా ఉండకూడదు (సామెతలు 12:10).

48. నా క్రియల వల్ల నాకు పేరు వస్తుంది (సామెతలు 20:11).

49. కష్టకాలంలో సహించాలి, పట్టుదలతో ఉండాలి (సామెతలు 24:10).

50. ఉత్తమ ఫలితాల కోసం సరైన సమయంలో పని చేయడానికి సిద్ధంగా ఉండాలి (సామెతలు 10:5, సామెతలు 20:4).

51. సోమరితనం జీవితంలో అనేక కష్టాలు తెస్తుంది, కాని పని అవకాశాలు తెస్తుంది (సామెతలు 15:19, సామెతలు 14:23).

52. అన్యాయంగా లాభం సంపాదించకూడదు (సామెతలు 10:2, సామెతలు 11:18, సామెతలు 15:27).

53. కష్టపడి పని చేసి, పొదుపు చేయడం ద్వారా డబ్బు సంపాదించుకోవచ్చు (సామెతలు 10:4, సామెతలు 12:11, సామెతలు 13:11, సామెతలు 21:20, సామెతలు 28:19).

54. నేను నీతిగా ఉంటే దేవుడు నాకు సమకూర్చుతాడు (సామెతలు 10:3).

55. నేను దేవునికి ఇస్తే, ఆయన నా ధనాన్ని, ఆస్తిని దీవిస్తాడు (సామెతలు 3:9-10).

56. వీలైనంత త్వరగా నేను చెల్లించవలసిన దానిని ఇతరులకు చెల్లించాలి (సామెతలు 3:27).

57. అవసరతలో ఉన్నవారి పట్ల దాతృత్వ భావంతో ఉండాలి (సామెతలు 11:24-25, సామెతలు 14:21, సామెతలు 19:17, సామెతలు 21:13).

58. నా డబ్బు నన్ను రక్షించదు, కాని నా నీతి నన్ను కాపాడుతుంది (సామెతలు 2:7-8, సామెతలు 10:9, సామెతలు 10:25, సామెతలు 11:28).

59. నేను వేరొకరి అప్పులకు బాధ్యత వహించకూడదు (సామెతలు 6:1-3, సామెతలు 17:18).